ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 116
పేజీలు : 3

బుధవారం, జనవరి 14, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## 18న ముఖ్యమంత్రి పర్యటన

**-ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్**



**టి మీడియా, జనవరి 13, ఖమ్మం రూరల్ :** ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా మద్దులపల్లి జెఎన్టియు ప్రాంతంలో చేయవలసిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు.ప్రోటోకాల్, శంకుస్థాపన పనులు, హెలిప్యాడ్ స్థలం, ఇతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ అలీమ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పోలీస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగులో అగ్రస్థానం

**-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
**-మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభం**



**టీ మీడియా ,జనవరి 13 ,రఘునాథపాలెం (ఖమ్మం):** జిల్లా అభివృద్ధితో పాటు రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటూ కార్యక్రమాలు చేస్తున్నామని, మూడు సంవత్సరాలలో ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం మంచు కొండలో ప్రాజెక్టు నీటి డెలివరీ సిస్టం వద్ద పూలతో కృష్ణ నీటికి మంత్రి ఘన స్వాగతం పలికి నిర్వహించిన బహిరంగ సభలో రైతులనుద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి గత ఏడాది ఇదే రోజు మంచుకొండ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా ఏడాది నాటికి సాగు నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ ల సహకారంతో ఈ పనులను సకాలంలో పూర్తి చేశామని అన్నారు. రఘునాథపాలెం మండలంలో అధికంగా గిరిజనులు, చిన్న, సన్న కారు రైతులు అధికంగా ఉంటారని, వీరికి కృష్ణ నీరు అందించేందుకు నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగు నీటి ఆకాంక్ష తీర్చామని అన్నారు.

**తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటినుండి**

ఇప్పటి వరకు 300 వరకు లిఫ్టు ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేసుకున్నారు. ఎన్ఎస్పీ మీద మంచుకొండ ఎత్తిపోతల పథకం చివరి లిఫ్ట్ అని, సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసుకుంటే గోదావరి జలాలు పుష్కలంగా మనకు



లభిస్తాయని అన్నారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ లో ఉన్న నీటితో రైతులు పంటలు పండించేందుకు తాత్కాలికంగా ఈ లిఫ్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. బుగ్గవాగు ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకుంటే ఎటువంటి లిఫ్ట్ లేకుండా గ్రావీటీ ద్వారా చెరువులు నింపుతామని అన్నారు. రఘునాథపాలెం మండలానికి కృష్ణా జలాలు, బుగ్గవాగు జలాలు, వర్షాధారంతో నీళ్ళొచ్చిన, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నీళ్ళు వస్తాయని తెలిపారు. ప్రజలు తమ పిల్లలను బాగా చదివించేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ విద్యాసంస్థలు, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల ఇక్కడే ఏర్పాటు అవుతున్నాయని అన్నారు.రాజమండ్రి, నాగపూర్, అమరావతి, హైదరాబాద్, ఎక్కడికి వెళ్ళాలన్నా రఘునాథపాలెం మండలం చుట్టుపక్కల ఉన్న జాతీయ రహదారుల ద్వారా మాత్రమే వెళ్ళాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఖమ్మం జిల్లాను ఉమ్మడి రాష్ట్రం పరిధిలో నెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నానని అన్నారు.
రఘునాథపాలెం మండల కేంద్రం, పోలీస్ స్టేషన్, ఇతర సౌకర్యాలు కల్పించామని, ప్రతిపక్షంలో ఉన్న రోజుల్లో కూడా అప్పటి పాలకులపై ఒత్తిడి పెంచి ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం, త్రాగు నీటి సరఫరా సౌకర్యం కల్పించామని అన్నారు.

మిగతా 3లో

## కారేపల్లి ఫారెస్ట్ కార్యాలయంలో కలపతో బొలెరో





- **స్పష్టత ఇవ్వని - ఎఫ్ఆర్ఓ**
- **పట్టుకున్న కలపపై పలు అనుమానాలు??**

**టీ మీడియా,జనవరి13, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలో గల కారేపల్లి ఫారెస్ట్ కార్యాలయానికి కలప తో కూడిన మహీంద్రా బొలెరో టీ స్ 28 టీ ఏ 5998 బండి చేరింది. అయితే ఈ కలప ను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారా? లేక ఇతర కారణాలతో ఫారెస్ట్ కార్యాలయానికి తీసుకొచ్చారా? అన్న

మిగతా 3లో




# గాంధీ మంచి కమ్యూనిస్టు నేత

- **అన్ని వర్గాలతో మమేకమై పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి**
- **. నిలిచారు**
- **క్యాన్సర్‌ని సైతం ధైర్యంగా ఎదుర్కొన్న నాయకుడు**
- **పోతినేని సుదర్శన్‌రావు**



**టీ మీడియా ,జనవరి 13 ,కల్లూరు**
పేద ప్రజల కోసం కడవరకు నిరంతరం శ్రమించి అందరినీ కలుపుకొని అన్ని వర్గాల్లో మమేకమై ప్రజల్లో తనకంటూ ప్రజల హృదయాల్లో ముద్ర వేసుకున్న కట్టా గాంధీ సేవలు ఎనలేనివని, ఆయన జీవితం ఆదర్శమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. మండల పరిధిలోని పోచవరం గ్రామంలో మంగళవారం సిపిఎం సీనియర్ నాయకులు కట్టా గాంధీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా సంతాప సభ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అధ్యక్షతన జరిగింది. పోతినేని మాట్లాడుతూ ఐదు దబ్బాలుగా కమ్యూనిస్టు రాజకీయలో రైతు నాయకుడిగా సిపిఎం మధిర పట్టణ కార్యదర్శిగా, మదిర కౌన్సిలర్ గా పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. పేద ప్రజలకు అండదండగా నిలిచారు. వారి కుటుంబ సభ్యులకు కూడా సిపిఎం పార్టీకి అంతే సహకారం అందించి పార్టీకి అండగా నిలబడ్డారు. గాంధీ మృతి పార్టీకి తీరనిలోటని, వారి మృతికి సిపిఎం పార్టీ తరపున నా తరపున నివాళులర్పిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ ఆమరజీవులు బోడేపూడి, చింతల పూడి జగ్గయ్య, కట్టా వెంకట నర్సయ్య బాటలో నడిచి పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి అన్నారు. కట్టా గాంధీ ఆశయాలను సాధించటం కోసం చివరి వరకు పనిచేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.
క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ధైర్యంగా ఉండి అదే ముందుగా పోరాడారని అన్నారు. పేద ప్రజలు కోసం పనిచేసే నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. కట్టా గాంధీ చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని ఆయన ఆశయాలు సాధించినప్పుడే మనం ఇచ్చే నివాళులు అన్నారు. పోచారం సర్పంచ్ కట్టా ధనమ్మ, మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, మాదాల వెంకటేశ్వరరావు,

మిగతా 3లో



## జెండా పండుగను విజయవంతం చేద్దాం

**ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయాలి**

**టీ మీడియా,జనవరి13, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలంలో ఈనెల 26న కాంగ్రెస్ పతాకాన్ని ఇంటింటికి ఎగరవేసి పండుగను జరుపుకుందామని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎస్సీ సెల్ ఇంచార్జీ దర్జీ చెన్నారావు అన్నారు. మంగళవారం కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలో సింగరేణి మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో చెన్నారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందేలా చేయటానికి గడపగడపకు ప్రచారం చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం సమిష్టిగా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందుల శ్రీనివాసరావు, చింతనిప్పు మాధవరావు, శ్రీలత, ఎండీ.కైజర్, మొగిలి నాగరాజు, అడ్డగోడ ఐలయ్య, కడియాల సుధాకర్, వాంకుడోత్ గోపాల్, ఆదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



## రేగులగూడెంలో బల్లాల వితరణ

**టీ మీడియా,జనవరి13, సింగరేణి (కారేపల్లి):** రేగులగూడెం గ్రామపంచాయతీలోని ప్రధాన కూడళ్లలో పిట్టల కార్తిక్ సిమెంట్ బల్లాలను వితరణ చేశారు. కార్తిక్ తన తల్లిదండ్రులు పిట్టల రామకృష్ణ-ఉపేంద్ర ల జ్ఞాపకార్ధం అందించిన బల్లాలను మంగళవారం సర్పంచ్ ఈసం మోతీ వీరస్వామి, వార్డు సభ్యుల చేతుల మీదిగా ప్రారంభించారు. ఈసంధర్భంగా సర్పంచ్ దాతను అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈసం అరుణ, గ్రామపెద్దలు ఈసం భాస్కర్, తురక నారాయణ, కల్తి రాంప్రసాద్, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోట్ల సురేష్ కు ధన్యవాదాలు

**టీ మీడియా ,జనవరి 13 ,తిరుమలాయపాలెం :**జల్లేపల్లి గ్రామ యువకులకు సోమవారం నాడు క్రికెట్ కిట్టు అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ జల్లేపల్లి గ్రామ యువతకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి, మా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పోట్ల కిరణ్ కుమార్ సోదరుడు మరియు అమ్మ కన్స్ట్రక్షన్ అధినేత అయిన పోట్ల సురేష్ అన్న మాకు అందించిన క్రికెట్ కిట్ ఎంతో అమూల్యమైనది, వెలకట్టలేనిది.ఆశయం మాది.. ఆయుధం మీది! మా గ్రామ యువత క్రీడా కలలను నిజం చేస్తూ, మీరు అందించిన క్రికెట్ కిట్ కేవలం ఆట వస్తువు మాత్రమే కాదు.. అది మాపై మీరు చూపిన బాధ్యత, నమ్మకం. క్రీడా స్ఫూర్తిని నింపుతూ, మైదానంలో మేము సాధించే ప్రతి పరుగులో మీ ఆశయ సాధన గుర్తు ఉంటుంది. ఈ గొప్ప సహాయానికి మా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని గ్రామ యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ తేజావత్ ఉపేందర్, గ్రామ యువకులు తురక వేణు, రమేష్, హరీష్, దిలీప్, గోపి, గోపిక్రిష్ణ, ప్రణయ్, రమేష్, ప్రవీణ్, వెంకన్న, రఘు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంక్ సేవలను సద్విని చేసుకోవాలి

**-మేనేజర్ కే సుబ్బారావు**

**టీ మీడియా ,జనవరి 13 ,తిరుమలాయపాలెం** :గ్రామీణ ప్రజలు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న విస్తృతమైన బ్యాంకింగ్ సేవలను పూర్తిస్థాయిలో వినిగించుకోవాలని తిరుమలాయపాలెం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కే సుబ్బారావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు స్వయం సహాయ సంఘాలు చిన్న వ్యాపారాలు యువత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఆర్థిక పథకాలను బ్యాంకు ద్వారా సులభంగా పొందవచ్చు అన్నారు. పంట రుణాల విద్యా రుణాలు గృహ రుణాలు మహిళ సాధికారత రుణాలతో పాటు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అవగాహన పెంపొందించడం ని లక్ష్యంగా బ్యాంకు పనిచేస్తుందని ఖాతాదారులను నేరుగా బ్యాంకును సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు ప్రజల ఆర్థిక అభివృద్ధి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎప్పుడు ముందుంటుందని ఆయన భరోసానించారు.ఈ కార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ కే సుబ్బారావు



ఫీల్డ్ ఆఫీసర్ గోపీచంద్ గ్రామ దీపికలు మేకల కృష్ణవేణి గోపాజి ఉపేంద్ర బ్యాంకు మిత్ర అనిత జాల ఉమేష్ కళాబృందం సభ్యులు శ్రీనివాస్ రాజు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## పల్లెలో సంక్రాంతి సంబురాలు ప్రారంభం

**టీ మీడియా,జనవరి13, సింగరేణి (కారేపల్లి) :** పల్లెల్లో సంక్రాంతి సంబురాలు ప్రారంభమైనాయి. పండుగకు పాఠశాలలకు సెలవు ఇవ్వటంతో పిల్లలు గాలి పటాలు ఎగరవేస్తూ కేరితలు కొడుతున్నారు. పండుగనాడు కొత్త ముగ్గులు వేయాలని అతివలు కొత్త ముగ్గుల ప్రాక్టిస్, పిండివంటలు చేయటంలో నిమగ్నమైనారు. పల్లెలో అరిసెలు, సకినాలు, జంతికలు, కారపూస వంటి పిండి వంటలు ప్రతి ఇంట్లో చేయటం అనవాయితీ. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, గ్రామీణ క్రీడలు నిర్వహిస్తుండటంతో సందడిగా మారాయి.



## పార పట్టిన సర్పంచ్ మత్రు

**దుబ్బతండాలో ముమ్మరంగ పారిశుధ్య పనులు**

**టీ మీడియా,జనవరి13, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం దుబ్బతండా గ్రామపంచాయతీలో సర్పంచ్ అంగోత్ మత్రు ఆధ్వర్యంలో మంగళవారం ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. దుబ్బతండా, మేకలతండా గ్రామాలలో సైడ్ కాలువలలో పుడిక తీయుట, రహదారికి ఇరువైపుల చెత్తకుప్పలను తొలగింపును చేశారు. సర్పంచ్ మత్రు స్వయంగా పార పట్టి పనులను నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ నేతృత్వంలో దుబ్బతండా గ్రామపంచాయతీలోని సమస్యలను పరిష్కరించుతున్నట్లు తెలిపారు. గ్రామంలో అర్హులందరికి ప్రభుత్వ పథకాలను అందించటమే ధ్యేయంగా పని చేస్తానన్నారు.

## ఆర్థిక సాయం

**టి మీడియా, జనవరి 13, గుండాల**

ఇటీవల జీపు బోల్తా ఘటనలో మృతిచెందిన పెరిక రామకృష్ణ కుటుంబానికి శంబుని గూడెం, శెట్టుపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ కార్యకర్తలు మృతుని కుటుంబానికి రూ.14000 ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శంబుని గూడెం సర్పంచ్ ఈసం సుమలత, చెట్టుపల్లి సర్పంచ్ ఢిల్లీ వసంతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజబాబు, సమ్మయ్య, చాట్ల బుచ్చయ్య, ఈసం వెంకన్న,బుక్య శ్రీను, కొరస స్వామి, నాగేంద్రబాబు, ఈసం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**-మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి వసుంధర**

**టీ మీడియా ,జనవరి 13 ,తిరుమలాయపాలెం** :జూపెడ సబ్ సెంటర్ పరిధిలో ఉన్న గ్రామాల్లో ప్రజలందరూ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి వసుంధర తెలిపారు మంగళవారం జూపెడ పల్లె దవాఖాన లో ఎన్ సి డి ఫాలో అప్ క్యాంపులో భాగంగా బీపీ షుగర్ పేషెంట్లు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి వసుంధర గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి ఎం ఎల్ హెచ్ పి ఓ జోత్స్నా ఏఎన్ఎం లు రాణి ఎల్లమ్మ ఆశ వర్కర్లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పిండిప్రోలు లో ఎన్‌సిడి క్యాంప్

**వైద్య సేవలు సద్వినియోగం**

**టీ మీడియా ,జనవరి 13 ,తిరుమలాయపాలెం :**మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ సి డి క్యాంపులో బిపి షుగర్ ఫాలో అప్ క్యాంపులో పిండిప్రోలు లో ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకున్నట్లు పి హెచ్ ఎన్ కే నిర్మల జ్యోతి తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పీహెచ్ఎంకే నిర్మల జ్యోతి సరోజ పప్పుల కస్తూరి ఎస్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార పార్టీ ముగ్గుల పోటీలు

**టి మీడియా, జనవరి 13, ఖమ్మం రూరల్ :**

**ఖమ్మం రూరల్** మండలం లోనీ అరెకోడు గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు చీమలదారి విశ్వనాథం ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొనిన వారిలో మొదటి బహుమతి మల్యాల శ్రీలత రెండవ బహుమతి ఆరేపల్లి భవ్య శ్రీ మూడవ బహుమతి సిలువేరు నికిత లకు బహుమతులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు అయినా చీమల దారి విశ్వనాథం గారి మరియు గ్రామ సర్పంచ్ గారైన అరెంపుల రమాదేవి గారీ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమలో గ్రామ సెక్రెటరీ హనుమంతరావు గ్రామ పంచాయతీ గుమస్తా బొమ్మగానీ పుల్లారావు తదితరులు పాల్గొనడం జరిగింది.





## సెంట్రల్ లైటింగ్ ,రోడ్డు పనులు విస్తరణ

### ఎంఎల్ఏ పాయంకి వినతి

**టీ మీడియా, జనవరి 13,అశ్వాపురం** పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని అశ్వాపురం సర్పంచ్ సదర్ లాల్ మరియు ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాశ్ రావు కలిసి ఎప్పుడో కావలసిన అశ్వాపురం మెయిన్ రోడ్డు విస్తరణ మరియు సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం అయినందుకు ధన్యవాదాలు తెలియచేశారు. అశ్వాపురం ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతము కావటం రోడ్డుమీదనుండినిత్యం వందలాదివాహనములు అనగా లారీలు,బస్సులు,పరిశ్రమలకు సంబంధించిన హెవీ గూడ్స్ వెహికల్స్, ద్విచక్రద్విచక్ర వాహనములు, భారజల కర్మాగారం ఉద్యోగులు మరియు వారి వాహనములు, మరియు ఆటోలు వీటి మూలాన తరచుగా ప్రమాదాలు తరచుగా ఆ జరుగుతుంటాయి కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయిన వాళ్లు ఎందరో కావున మంచి కంటి నగర్ నుంచి ఆర్ అండ్ బి ఆఫీస్ వరకు. ఫారెస్ట్ ఆఫీస్ నుండి చింతిర్యాల క్రాస్ రోడ్ వరకు డివైడర్లు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సుమారు పదిహేనువందల మీటర్లు దూరం ఉన్నందున అదనంగా అనుమతులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.

## కారేపల్లి ఫారెస్ట్ కార్యాలయంలో కలపతో బొలెరో

విషయాలపై ఇప్పటివరకు స్పష్టత లేదు.ఈ ఘటనపై మా టీ మీడియా ప్రతినిధి వివరాలు కోరగా, సంబంధిత కారేపల్లి ఎఫ్ ఆర్ ఓ ఎప్ప ప్రొడిటర్స్ తనకు సమాచారం లేదని, బీట్ ఆఫీసర్‌ను సంప్రదించాలని సూచించారు. కాగా బీట్ ఆఫీసర్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడం గమనార్హం.దీనిపై ఎఫ్ఆర్‌వోను మళ్లీ ప్రశ్నించగా...నాకు దీనితో సంబంధం లేదు, నాకు ఏమీ తెలియదు అని సమాధానం ఇవ్వడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలోని ఏం జరుగుతుందో తెలుసుకోలేని ఫారెస్ట్ ఎఫ్ ఆర్ ఓ పనితీరు తేటతెలమవుతుంది అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేకుండా పోతుంది. ఈ కలప తరలింపు అంశంపై అటవీ శాఖ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## గాంధీ మంచి కమ్యూనిస్టు నేత

బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు, కృష్ణా జిల్లా పార్టీ నాయకులు వీరారెడ్డి, సీనియర్ నాయకులు తాత భాస్కరరావు మాట్లాడుతూ కట్టా గాంధీ మధిర పట్టణం లో అన్ని వర్గాలతో సంబంధాలు కలిగి ప్రజలతో కలిసి ఉద్యమాలు నిర్వహించారని వారు కొనియాడారు. మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ మాట్లాడుతూ మధిర డివిజన్ ఉద్యమంలో సీపీఐ(ఎం) అభివృద్ధికి కృషి చేశారు. కట్టా వెంకటనర్సయ్య గెలుపులో కూడా గాంధీ కృషి మరువలేనిది అన్నారు. మాజీ జెడ్పీ చైర్మెన్ లింగాల కమల రాజు మాట్లాడుతూ గాంధీ మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొంది ప్రజా ప్రతినిధిగా రాణించారు. బిజెపి నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి విద్యార్థి దశ నుండి దగ్గరుండి చూసిన వ్యక్తినని అన్నారు. ప్రొఫెసర్, జెవివి రాష్ట్ర అధ్యక్షులు సత్య ప్రసాద్ మాట్లాడుతూ మరణం ఎవరికైనా తప్పనిది. కానీ మరణించినా ప్రజలలో బ్రతికి ఉండాలనే లక్ష్యం కలిగి ఉండటం గొప్పతనమన్నారు. మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడారు. సీఐటీయ జిల్లా అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కష్టాలలో గాంధీ పాలు పంచుకుని కృషి చేసిన వ్యక్తి అన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ కట్టా గాంధీలో ప్రజా ప్రతినిధిగా పార్టీ ఆర్గనైజర్ మాత్రమే కాక ఒక కవిని, రచయిత ను కూడా చూసామన్నారు. కట్టా పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ ఎర్ర జెండా పార్టీలో పనిచేయటం సులభమైన పని కాదు. అదొక ముల్లకిరీటం లాంటిదన్నారు. మా నాన్న అంత్యక్రియలకు అన్ని పార్టీల నాయకులు హాజరై సంతాపం తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, కృష్ణా జిల్లా నాయకుల వీరారెడ్డి, మదిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, దొండపాటి వెంకటేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్, ఉమ్మినేని కోటయ్య, పారుపల్లి కృష్ణారావు. ప్రసంగించారు.

### కట్టాగాంధీ మృతి పేద ప్రజలకు తీరంలోటు

పేద ప్రజల కోసం కడవరకు పనిచేసి క్యాన్సర్ వ్యాధితో సిపిఎం సీనియర్ నాయకులు కట్ట గాంధీ మృతి పేద ప్రజలకు తీరనిలోటని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బివి రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సంతాప సందేశంలో పేర్కొన్నారు. మంగళవారం వారు పంపించిన సందేశంలో గాంధీ సేవలను కొనియాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసిన గాంధీ ప్రజల్లో ఎప్పుడు జీవించే ఉండాలని పేర్కొన్నారు. ఆయన మృతి పేద ప్రజలతోపాటు పార్టీకి కూడా తీరని లోటు అన్నారు . గాంధీ మృతికి నివాళు లర్పిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# మీవి శంకుస్థాపనలు.. మావి పనులు

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**టీ మీడియా,జనవరి13,మహబూబాబాద్ :**బీఆర్ఎస్ నాయకత్వంపై , గత ప్రభుత్వంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిప్పులు చెరిగారు. మహబూబాబాద్‌లో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూనే, ప్రతిపక్షాలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోయినప్పటికీ, ప్రతి రూపాయిని పొదుపు చేస్తూ పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. “గత ప్రభుత్వం కేవలం శంకుస్థాపనలకే పరిమితమైంది తప్ప, పనుల కోసం నిధులు కేటాయించలేదు. కానీ మా ప్రజా ప్రభుత్వం మాటల కంటే చేతలకు ప్రాధాన్యత ఇస్తోంది అని ఆయన స్పష్టం చేశారు పదేళ్ల కుటుంబ పాలనలో రాష్ట్రాన్ని ఆగమాగం చేశారని పొంగులేటి మండిపడ్డారు. కనీసం లక్ష రూపాయల రుణమాఫీ కూడా చేయలేకపోయిన బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. “దశాబ్ద కాలంలో పేదలకు ఒక చిన్న ఇల్లు కూడా ఇవ్వలేని వారు, ఈరోజు మాట్లాడుతున్నారు. మేం పార్టీలతో సంబంధం లేకుండా, అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మిస్తున్నాం” అని ఆయన వివరించారు.కేటీఆర్ చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. మాయ మాటలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన వారు, మళ్ళీ అధికారం కోసం పిచ్చి వేషాలు వేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికలను సెమీఫైనల్ అని అంటున్న కేటీఆర్ కు, “రా.. ఈ గేమ్ ఆడదాం” అంటూ బహిరంగ సవాల్ విసిరారు. రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజన అశాస్త్రీయంగా ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఒక్కో నియోజకవర్గం మూడు జిల్లాల్లో విస్తరించి ఉండటం వల్ల పరిపాలన పరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని, నాలుగు గోడల మధ్య కాకుండా ప్రజల మధ్యే నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టబోమని మంత్రి తేల్చి చెప్పారు. చివరగా, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.





## తుళ్లూరి బ్రహ్మయ్య చే టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా,జనవరి 13, అశ్వాపురం:** టీ మీడియా క్యాలెండర్లను ఉమ్మడి జిల్లాల మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు తుళ్లూరి బ్రహ్మయ్య ఆవిష్కరించారు తుళ్లూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆన్లైన్ మీడియా దే పైచేయి అన్నారు. టీ మీడియా ఆన్లైన్ పేపర్ చాలా బావుంది ఎప్పటికప్పుడు వార్తలను ఎప్పటికప్పుడు తెలియజేసే విధానం చాలా బాగుంది భవిష్యత్తులో టీ మీడియా చాలా అభివృద్ధి చెందాలి అని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,మాజీ ఎంపీ టి సి గంగాభవాని,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జుజ్జువరపు వాసు,వాసి రెడ్డి రమేష్, తెలుగు రైతునాయకులు మండే పూడి భాస్కర్, అశ్వ పురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్ ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు పాల్గొన్నారు.

## వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**టీ మీడియా,జనవరి 13, వైరా**

వీబీ-జీరామ్‌జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, గ్రామీణ పేదలకు జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, పూర్తి స్థాయిలో అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయం బోడెపూడి భవనంలో డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని కోరారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న పేదలకు కూడా ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఆయిల్ పామ్ సాగులో

వ్యవసాయానికి అవసరమైన గోదాములు, ఇతర మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నామని అన్నారు. రైతులకు ఎటువంటి యూరియా కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు, విద్యుత్ సరఫరా, సాగునీటి సమస్య లేదని మంత్రి తెలిపారు. గత పాలకులు చేసిన నష్టాలను భరిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరుస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా అనేక ఆర్థిక ఆటంకాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విదేశాలకు నేడు చెల్లిస్తున్న లక్ష కోట్లు మన రైతులకు దక్కాలని మంత్రి అన్నారు. ప్రస్తుతం కృష్ణ నీటితో నింపిన చెరువులను వచ్చే సంవత్సరం నాటికి సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి గోదావరి జలాలతో నింపడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఒక సంవత్సరం వ్యవధిలో ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర చాలా కీలకమని అన్నారు. అధికారులు స్థానిక రైతులు సమన్వయంతో పనిచేయడం వల్ల పనులు వేగవంతంగా పూర్తి చేసుకున్నామని తెలిపారు. సాగు నీరు రావడంతో ఇక్కడి రైతుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సాగునీరు అందించేందుకు మంత్రివర్యులు అనేక ఇబ్బందులు వచ్చినప్పటికీ మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేశారని తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో ఉన్న సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు మరింత ఉత్సాహంగా పని చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.మంచుకొండ ఎత్తిపోతల పథకం స్ఫూర్తిగా తీసుకొని గ్రామాలలో ప్రజాప్రతినిధులు పని చేయాలని, అధికారులు సంపూర్ణ సహకారం నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అందిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి రఘునాథపాలెం మండలంలో రైతులకు ఉన్న సాగునీటి కష్టాలను గుర్తించిన మంత్రి వర్యులు 33 చెరువులను నింపుతూ 2400 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించేలా 66 కోట్ల వ్యయంతో మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేశారని తెలిపారు. నేషనల్ ఎడిబుల్ ఆయిల్ మిషన్ కార్యక్రమం క్రింద ఆయిల్ పామ్ సాగును మంత్రివర్యులు స్వయంగా ప్రోత్సహిస్తున్నారని, రైతులకు సాగునీటి కష్టాలు తొలగినందున వారు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ వంటి పంటలు సాగు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.